# అతడు-ఆమె

## — బుద్ధి యజ్ఞమూర్తి

అతడు:

పరిచయమైన నాలుగు నెలల తర్వాత రామ్మోహన్ నాతో అన్నాడు —''రాజా! రేపు మా మేరేజ్‌డే నీవు లేకపోతే నిండుదనం ఉండదు. నీవు తప్పకుండా రావాలి. నా వైఫ్ కూడా నిన్ను చూడాలని ఎప్పట్నుంచో అంటోంది. ఆమె కూడా మరీ మరీ చెప్పింది''.

టేబిల్ పైన ఉన్న యాపిల్ ని తీస్కొని నాలుగు ముక్కలు చేసి రెండు ముక్కలు అతనివైపు జరిపాను.

''నిజంగానా! నీ మేరేజ్‌డేకి నీవు ఇన్వైట్ చేసిన తర్వాత కూడా రాకుండా ఎలా ఉంటాను'' అని 'ఎప్పుడది?' ప్రశ్నించాను.

''రాబోయేది'' చెప్పాడతను.

మర్నాటి రోజు సాయంత్రం రామ్మోహన్ వాళ్ళింటికెళ్ళాను. అప్పుడే తెలిసింది నేనొక్కడినే అతిథిని. రామ్మోహన్ తన భార్యను 'సుధ' అంటూ పరిచయం చేశాడు. తన భార్యతో 'ఇదిగో నీ అభిమాన రచయిత— రాజు' అంటూ నన్ను కూడా పరిచయం చేశాడు.

నేను ఆమె అద్భుత సౌందర్యానికి అచ్చెరువొందుతూ నా చేతిలోని 'అలుమగలు' పుస్తకం బహుమతిగా ఇచ్చాను.

ఏమని వర్ణించను? ఎలా వర్ణించను? ఆమె ముగ్ధమోహన రూపాన్ని ఒక్క మాటలో అయితే చెప్పగలను— ఆమె నిజంగా అపురూప, అతిలోక సౌందర్య రూపిణి.

ఆమె రూపానికీ, రామ్మోహన్ ఆకారానికి శృతి కలవలేదు. వారి ఇద్దరి దాంపత్యానికి ఇంతవరకు ఫలం ఎందుకు కలగలేదో అర్థమవలేదు. ఎవరిదో లోపం?

డైనింగ్ టేబిల్ పైన ఆమె నాకు ప్లేట్లో భోజనం వడ్డించేప్పుడు తల క్రిందకు వాల్చే ఉన్నాను. వడ్డించేప్పుడు ఆమె వంక చూస్తే ఏమనుకుంటుందోననే అనుమానం వల్లనే కావచ్చు. నేనెక్కువగా వాళ్ళతో మాట్లాడలేక పోయాను. ఆమెను ఎన్నిసార్లు చూచినా తృప్తి తీరడం లేదు. ఆమె వేపు చూస్తాను— ఎక్కడ గమనిస్తుందోనన్న భయంతో చూపులు తిప్పేసుకుంటాను— మళ్ళీ చూస్తాను— తిప్పేసుకుంటాను. అక్కడ ఉన్నంత కాలమూ నాకా తంటా తప్పలేదు.

ఇక రాత్రి నిద్రలేదు. జాగారంతోనే గడిచి పోయింది కాలమంతా.

★★ ★★ ★★

ఆమె:

రామ్మోహన్ రాజు గురించీ, అతగాడి రచనల గురించీ గొప్పగా చెప్తుంటే నేనూ అతని సాహిత్యం చదవకుండా ఉండలేకపోయాను. ఏం ఆకర్షణ అతని రచనల్లో. అతని శైలి నన్ను మెస్మరైజ్ చేసింది. స్త్రీ పాత్రలేని కథేమైనా ఉంటుందాయని వెదికాను. అస్సలు కనుపించలేదు. కథ ఆరంభమైన స్టటి నుండీ ఆఖరయ్యేవరకు అంతు తెలియని ఉత్కంఠ. అతని కథనంలో ఉంది ఆ మహోత్యం. అతను తీసుకునే ఇతివృత్తంలో వుంది ఆ గొప్పతనం. అవి చదివాక అతని రూపం చూడాలన్న ఆరాటం నాలో అంతకంతకూ విస్తృతరూపం ధరించింది.

రామ్మోహన్‌తో ఓసారి ప్రత్యేకంగా అడిగినట్లు కాకుండా మాటల మధ్యలో చెప్పాను— ''ఓసారి అతన్ని ఇక్కడకు తీసుకు రాకూడదా'' అని.

''అలాగే! కానీ అతనికి ఖాళీ ఎక్కడ దొరుకుతుంది'' అన్నాడు. అలా రోజులు గడుస్తుండగానే మా మేరేజ్‌డే వొచ్చింది. ఈ సందర్భం ఒక అవకాశంగా లభ్యమైంది నాకు. రాజుని ఆహ్వానించాల్సిందిగా ఆయనతో గట్టిగా చెప్పాను. రామ్మోహన్ వచ్చి చెప్పిందాకా నా మనసు నిలవలేదు. మరెవ్వరినీ పిలవకూడదనే ముందుగనే నిశ్చయం చేసుకున్నాను

ఆ రోజు చేత్తో ఏదో పుస్తకం పట్టుకొని అయిదడుగుల పదంగుళాల ఎత్తున్న ఓ వ్యక్తి మా ఇంటికొచ్చాడు. నేనతని వంకే చూస్తున్నాను. రామ్మోహన్ అతడ్ని రాజుగా పరిచయం చేసినప్పుడు ఈ లోకంలోకొచ్చాను.

మా ఇద్దరికీ శుభాకాంక్షలు తెలియజేసి రాజు తన చేతిలోని పుస్తకాన్ని నా చేతికందించాడు. అతడు కావాలనే చేశాడో, అవే యథాలాపంగా తగిలాయో, ఇవేవీ కాక నా ప్రయత్నమేమో అతడి చేతివేళ్ళు నా చేయిని తాకాయి. చరుగ్గా కళ్ళెత్తాను. అతను ఇదేమీ పట్టించుకోనట్లు మామూలుగా కన్పించాడు. పుస్తకం వేపు చూపు మరల్చాను. 'అలుమగలు' అతని లేటెస్ట్‌కి ముచ్చట పడ్డాను.

రాజెక్కువ మాట్లాడలేదు. మొహమాట పడ్డాడేమో! ఎంత రచయితైనా ఆడవాళ్ళ ముందు 'అతి వినయవంతులవుతారేమిటి చెప్మా' అనుకున్నాను. పరీక్షగా చూశాను. అతడి ముందు రామ్మోహన్ బలాదూర్! మంచి స్ఫురద్రూపి, వ్యాయామం చేస్తాడమో మజిల్స్ కనిపిస్తున్నాయి. వెయిట్ అరవై ఐదు వరకూ ఉండొచ్చు. తలకట్టు, మీసకట్టులో 'నాగార్జున'ని మించిపోయాడు.

నా కన్నా ఒకటి రెండేళ్ళు చిన్నవాడయ్యుండొచ్చు బహుశా.. అయినా ఇంకా పెళ్ళెందుకు చేసుకోలేదు... ఎవరూ నచ్చకనా... ఏమై ఉంటుం దబ్బా?

ఆ రాత్రి రాజు, రామ్మోహన్‌లో ప్రత్యక్షమయి నానా యాగీ చేశాడు. ''ఛీ! ఇలా అనుకోడం తప్పుకదూ!'' అనుకున్నాను. ''ఎందుకు తప్పు. మనిషన్నాక ఇష్టాయిష్టాలుండవా'' అని సమాధాన పరుచుకున్నాను. ఏమైనా నేను నిద్రపోలేదు.

★★ ★★ ★★

అతడు:

ఇప్పుడు వారానికోసారి రామ్మోహన్ ఇంటికెళ్తున్నాను. అతని కోసం మాత్రం కాదని ఈ పాటికె మీరు గ్రహించి ఉంటారు. మీ అనుమానం నిజం. సుధ కోసమే! ఆమెతో మాట్లాడిందాకా మనసు నిలిచేది కాదు. ఆరోజులు ఎలా గడుపుతానో— ఆదివారమొస్తే చాలు ఆమె ముంగిట్లో వాల్తున్నాను. నా రచనా వ్యాసంగంలో రాశి తగ్గింది. అంతేమీ ఆమె సూక్ష్మ బుద్ధికి, సునిశిత గ్రాహ్యశక్తి జోహార్లర్పిస్తూ, నా జ్ఞానాన్ని పెంచుకుంటూ రచనల్లో వాసిని పెంపొందించుకుంటూ వ్రాస్తున్నాను.

ఈ చలికాలం నాకోసం ఓ స్వెటర్ అల్లిచ్చింది. ఆమె పని తనానికి మెచ్చుకోకుండా ఉండలేక పోయాను. తీరిగ్గా కూర్చొని వుండటం ఆమె కిష్టం ఉండదు. ఏదో ఒకటి చేస్తూనే ఉంటుంది. ఎక్కువగా ఆలోచిస్తున్నట్లు కనుపించేది కాదు. ఏదన్నా ప్రశ్నవేస్తే తటాలున సమాధానం వొచ్చేది ఆమె నుండి. అదే ఆమె గనుక ఏదైనా వేస్తే




సమాధానం కోసం కొద్దిసేపు తడుముకోవాల్సి వచ్చేది.— ఇంతాపాటి రసయుతనై ఉండి కూడా.

ఎంత సేపూ ఆమె కళ్ళ మెరుపు నన్ను విసుక్కి చేస్తూ ఆమె ముందు నేనొక అల్ప ప్రాణిగా తయ్యేది నాకు.

★★ ★★ ★★

ఆమె:

స్వయంగా నా చేతుల్తో అల్లి ప్రెజెంట్ చేసిన స్వెట్టర్ వేస్కొని ఆ సాయంకాలం రాజు అనిరుద్ధుడిలా నా కళ్ళకు కన్పించాడు. బాగా నప్పిందది. గార్డెన్లో బొడ్డుమల్లి సౌరభాల మధ్య అతడి సాన్నిహిత్యం నన్ను నేను మరచేట్లు చేసింది.

ఎంత చేరువవుదామన్నా చేరనివ్వడే? తన ఉద్దేశం ఏమిటసలు? విహితుననీ, తన స్నేహితుడి భార్యననీ ఉపేక్షిస్తున్నాడా? అలాగైతే అతడి కళ్ళల్లోని నన్ను చూసినంతనే వెలుగెందుకు? నాతోటి ఇంత చనువెందుకు?

"రాజా! ఈ వేళ చాలా ముద్దుస్తున్నావోయ్!" అన్ని తెగించి.

"పెళ్ళేస్తావా కొంపతీసి! మీ ఆయన చూశా డంటే నన్ను మళ్ళీ ఈ గడప తొక్కనివ్వడు" అని దూరం, దూరం జరిగాడు. నిజంగానే పెడతాను కున్నాడా... కావాలని అలా జరిగాడా...

తెల్ల గులాబీ తుంచి అతనికిచ్చాడు.

"ఏమిటి? నాకెందుకు?" అన్నాడు అమాయ కుడిలా. 'బుద్ధవతారం' కదూ! 'నా తల్లో పెట్టడానికి' అన్నాను. అతడికి వీపు పెట్టి, కను కొనల్లోంచి గమనించాను. అతడి చేయి సన్నగా కంపించడాన్ని తల్లో ఆ పూవునతడు సున్నితంగా, అపురూపంగా తురుముతున్నట్లనిపించి పరవశంగా కళ్ళు మూసుకున్నాను.

గోళ్ళు గిల్లుకుంటూ పచ్చిక మీద కూర్చున్నాడ తను. కొద్ది నిమిషాలు మౌనంతో గడచిపోయాయి. ఏం మాట్లాడాలో తెలీని సందిగ్ధంలో పడ్డాను. రామ్మోహన్ రావడంతో మౌనం భగ్నమైంది.

★★ ★★ ★★

అతడు:

"సుధా! ఇప్పటి దాకా నన్నెందుకు చిత్రవధకు గురి చేశావు" అంటూ ఆమె పెదవులను

అందుకున్నాను. వొదిలాక "నీవేం చేశావు మరి నన్ను" అంది. అవును! ఆమె దగ్గరికి వస్తున్న లోకం మీద భీతితో సంశయిస్తూ వొచ్చాను. ఇష్టాను సారం ప్రేమించుకోవచ్చనే స్థితికి ఇంకా రాని ఈ సంఘం మీద భయంతో వెనుకాడుతూ వొచ్చాను. రామ్మోహన్‌కి ద్రోహం చేస్తున్నాననుకొని భ్రాంతి పడ్డాను. మేమిద్దరం ప్రేమించుకున్నాక ఎవరి గురించో ఎందుకు? ఇప్పటి దాకా ఆ ఆలోచన కలగలేదు. ఆ ఆకర్షణ, ఆ మాయ నుండి నేను విడవడలేనని తెలిసిపోయింది. ఈ రోజు, రేపు అంతా సుధే ఇక నాకు!

"ఈ అందమంతా ఎందుకు పోగు చేశావు?" ఈ సుఖం ఎక్కడ తప్పిపోతుందోననే సందేహంతో గట్టిగా కావలించుకుంటూ అడిగాను.

"నీ కోసమే కాదూ!" అంది కళ్ళు మూసుకుంటూ.

"నేను నీలోని వెలుగును, తీక్షణతను భరించ లేను సుధా" అంటూనే పెనవేసుకుపోయాను.

ఎన్ని రోజుల నిరీక్షణో.... ఎన్ని యుగాల విరహమో... అణువణువూ విద్యుత్తరంగమై... మదించిన నాగ సర్పాలమే అయ్యాము. ముప్పయ్యేళ్ళ బ్రహ్మచర్యం మట్టిపాలైపోతున్న, సుందర, సుమధుర క్షణాలవి. ఊహించి కథల్లో రాయడమే తప్ప అనుభవానికి ఇంతవరకూ రాని ఆ మహోత్తుంగ రాస క్రీడలో తొలిసారిగా పాల్గొంటూ అమర సుఖాలనుభవిస్తున్నాను.

"సుధా... సుధా... ఏం చేసుకోను ఇంత అందం. నాకేమో తోచడం లేదు" ఏవేవో పిచ్చి ప్రేలాపనలు నా నోటినుండి. నా బలమైన బండ శరీరం కింద కోమలమూ. మెత్తనైన ఆమే దేహం నలిగిపోతుందేమోనని లేవబోయాను. నా కాళ్ళను తన కాళ్ళతో మెలేసి, నా తలను తన మహావేశంతో ఊగిపోతున్న రెండు బంగారు కలశాల్లాంటి అవయవాలకు హత్తుకుంది.

కళ్ళు చెదరగొడుతున్న వాటికేసి మోహంతో కాంక్షగా రుద్దుకున్నాను. కాంక్ష తీరలేదు. చేతులకి పని కల్పించాను. తనివి తీరలేదు. పిచ్చిగా, ఆత్రంగా ఉంది నాకు. అప్రయత్నంగానే నా వొళ్ళు ఆ కార్యంలో చురుగ్గా పాల్గొంది. వాలిపోయాను. చిరికి, ఆమె మీదికి.

ఆమె కనుల నిండా ఆనందం, తృప్తి. నా జుట్టులో వేళ్ళు పోనిచ్చి తన సంతోషాన్ని నా నుదుటి మీద ముద్దు పెట్టుకోడం ద్వారా తెలియపర్చింది.

★★ ★★ ★★

ఆమె:

తొలి శృంగార పాఠాన్ని నానుంచి నేర్చుకున్న రాజు తర్వాతర్వాత నాకే ఎన్నో పాఠాలు నేర్పాడు. అతడి అల్లరి, చేష్టలా చూచి ఆశ్చర్యపోతున్నాను. 'అప్పటి రాజేనా?' అని.

రామ్మోహన్‌కి మా ఈ కథంతా తెలిస్తే ఏమవుతుందో? ఈ రహస్య ప్రేమాయణాన్ని తను ఎలా రిసీవ్ చేసుకుంటాడో? నేను చేసింది, చేస్తున్నదీ 'తప్పు' అనే అభిప్రాయం నాకిప్పుడే లేశమాత్రమైనా లేదు. రాజు కోసం, రాజు ప్రేమ కోసం నేనెలాంటి పరీక్షకైనా సిద్ధపడే ఉంటాను. అయినా ఇప్పుడు ఏమవుతుందనే బెంగ ఎందు కసలు? రాజు నా వాడయ్యాక, అతని తోటి స్వర్గ సౌఖ్యాలనుభవించాక... ఇది చాలదూ నా బ్రతుక్కి!

రాజు ప్రతి రూపం నాలో రూపు దిద్దుకుం టోందని తెలిశాక రాజు కంటే రామ్మోహనే ఎక్కువ ఆనందించడం చూసి నిర్ఘాంతపోయాను. తన వలన నేను తల్లిని కాలేనని అతనికి తెలుసునే? మరిప్పుడు నేను తల్లినవడం వేరొకరి వల్లనని అతనికి తెలిసిపోయుంటుంది కదా! ఒకవేళ మా సంగతి అతనికి తెలిసిపోయిందో? తెలిసినా ఇంత ఆనందం ఉంటుందా? ఏమిటీ మిస్టరీ?

★★ ★★ ★★


అతడు:

సుధ గర్భం ధరించిందని తెలిసినప్పుడు సంతోషం కలిగినా బాధ కూడా కలిగింది. మా ఇద్దరి వ్యవహారం తప్పకుండా రామ్మోహన్‌కి తెలిసిపోయుంటుందని నిశ్చయం చేసుకున్నాను. అతడే నాకెప్పుడో చెప్పాడు —"తనకు తండ్రినయ్యే యోగ్యత లేద"ని. అదే నన్ను కృంగదీసింది. ఇక అతడి ముందు ఎలా తలెత్తుకోడం? ఏదో గిల్టీ కాన్షస్‌నెస్ నాలో.

అతడ్ని తప్పుకు తిరిగాను చాలా రోజులు. ఓసారి అతడి ముందు పడక తప్పని స్థితి ఎదురయ్యింది. మామూలుగానే కన్పించాడు. నా మీద ఏమీ అనుమానపడ్డట్టే అన్పించలేదు.

సుధకు నెలలు నిండాయి. హాస్పిటల్లో మగ శిశువుని ప్రసవించింది. నర్స్ వచ్చి ఈ విషయం చెప్పగనే రామ్మోహన్ వెలిగిపోతున్న కళ్ళతో నావంక చూసి లోపికి పరుగెత్తాడు. వెనుకనే నేమో వెళ్ళాను.

నవ్వుతూ కన్పించింది సుధ. రామ్మోహన్ అన్నాడు —"రాజూ! అచ్చు నీ పోలికేనోయ్!"



## టీనా నిశ్చితార్థం

సంజయ్ దత్, రాజేష్‌ఖన్నాల తర్వాత అనిల్ అంబానీతో సరాగాలుపాడిన టీనామునిమ్ చివరికి ఎలాగైతేనేం అతనితో బంధాన్ని గట్టిపరుచుకుంది. ఇటీవలనే అనిల్ అంబానీతో ఆమెకు బొంబాయిలో నిశ్చితార్థం జరిగింది.

